# చీటిలో చీటి

శిష్టా సోమసుందరం.

"ఏమండీ? అమ్మాయి పెండ్లిమాటేంచేశారు. మీకు ఆఫీసుపనులు ఎడతెరిపిలేకుండా ఉంటూనే ఉంటాయి. ఏదో తీరుబాటుచేసుకుని ఎక్కడైనా మంచి సంబంధముతీసుకవచ్చి పెళ్ళి చేసేస్తేనేగాని, ఎదిగిన పిల్లను, యెన్నాళ్ళని యింట్లో ఉంచుకోడం."

"అయితే ఏమంటావు. ఎక్కడా తీరుబాటు లేందే? చూస్తున్నావుకదా"

"చూస్తూనే ఉన్నాను. ఎప్పుడూ మీగోలే కాని మరి యితరగోల అక్కరలేదు."

"అయితే రేపు క్లాజల్ లీవు పెట్టి రాజమండ్రి వెళ్ళివస్తా."

"రాజమండ్రిలో యెవరున్నారు"

"నీకెప్పటికప్పుడే మరగడువు. రాజమండ్రిలో మా అప్ప కొడుకున్నాడు. వాడిదగ్గర ఒక కొడుకున్నాడు. వాడికీ యింకా పెళ్ళిఅవలేదు. వాళ్లు ఒప్పుకుంటే మూడేలగువులు పెళ్ళిచెయ్యడం ఎంతసేపు."

"అయినా అమ్మాయికి యిష్టమో అయిష్టమో అడిగి చూడండి"

"అమ్మాయిని కనుక్కొని అమ్మాయి యిష్టప్రకారం చేస్తే మనం దానికి పెళ్ళిచేసినట్టే"

"అయితే అమ్మాయి చూసుకోకుండా పెండ్లిచెయ్యడమా?"

"అదికాదు దానిఅర్థం మనం అందరం చూచేక బాగుంటేనే పెళ్ళిచెయ్యడం"

"ఏమో, నాకన్నియు తెలియవు. అమ్మాయికి యిప్పుడు పదహారేండ్లు దాటినవి. పెండ్లికొడుకు పాతికేండ్ల లోపువాడయి ఉండాలి. తెల్లగా ఉండాలి, చదువుకున్నవాడయి ఉండాలి, తల్లి, దండ్రి యుండాలి. మన అమ్మాయికి ముప్ఫయి తులాల బంగారము, సేరు వెండి పట్టుచీర పెట్టాలి. వియ్యపురాలి లాంఛనములు మరి యితర లాంఛనములు జరపాలి. నాలుగూమూసి మంచి సాంప్రదాయము కలవాడినిచూచి రైటు చేయవలెను."

"కోరికలన్నీ బాగానేయున్నాయి. యివన్నీ కుదరాలంటే యెక్కడ! యిప్పటికే రెండేళ్ళయి సమర్తాడి కూర్చుంది అందులోకీ మనలో సమర్తాడిన పిల్ల అంటే వెలివేసినట్టు చూస్తున్నారు. దాని ధర్మమూఅంటూ శారదాబిల్లురాబట్టి యిలాగయినా నిలబడుతున్నాం. లేకపోతే మనం కులంలోనే పనికిరాకుండా చేతురు మనవాళ్లు. అందుచేత పెళ్ళిఅనటమే కష్టంగాయుంటే యీ కోరికలన్నీ ఏంటి చూలింతరాలులాగ."

"చాలెద్దురు మీమాటలు మీరును. నేప్పుకపోయేరు. ఆనెంబరంకూడా తీరుతుంది. యింకో రెండుమాసములు వదిలేస్తారా."

"అందుకనే నేను తొందర పడుతున్నాను. స్త్రీబుద్ధిః ప్రళయాంతకః అన్నట్లు యింకాయిలా వదిలిపెట్టేస్తే ఎప్పటికే ఏబుద్ధి పుట్టునో అని"

"అయితే మనవాళ్ళను కూడా భోగట్టా చెయ్యండి. అయితే అయినవాడికిపెళ్ళి కాకపోతే గులాపోడుపెళ్ళి."

"అయ్యో దాని ముద్దు ముచ్చట్లు జరగవు అనడానికి వాళ్ళు పరాయివాళ్ళు కారు. లాంచనములు వాటికీ నీకేంపెట్టేరో దానికీ అదేపెడ్తారు'

ఇంతలో కమల అచ్చటకివచ్చి ఏమిటమ్మా నాన్నతో చెప్పుతున్నావు అని తల్లిని అడిగెను.

"మరేముంది నీపెళ్ళిగురించి మంచి సంబంధము ఏదైనా చూడమంటున్నా."

"ఆమాట విన్నదగ్గరనుంచీ కమలగుండెలో రాయిపడ్డట్లయింది. ఆమె ప్రేమించిన మనోహరుని, ఆమె అంతరాత్మయందు కలుపుకొన్నతనిని పెళ్లిచేయుదురో లేదో అన్నభయం ఆవేశించింది. ఆరోజు మొదలు ఆమెకు తిన్న తిండి వంట పట్టలేదు కంటూర నిద్రలేదు.

నాడు శనివారము సుందరావుగారు ఆఫీసుకు మూడుదినములు సెలవు పెట్టి రాజమండ్రి పిల్లి ప్రియత్నంమీద వెళ్లినారు. కమల తల్లి యిద్దరేవున్నారు. ఇంతలో "సుందరరావుగారున్నారా" అని ఎవరో కేకవేసిరి వెంటనే కమలవచ్చి తలుపుతీసి "అమ్మా మనోహరంబావ వచ్చేరే" అని చెప్పగా ఆమె "మనోహరం ?ఎప్పుడువచ్చేవోయి ? 'అని ప్రశ్నించెను.' 'యిప్పుడే వచ్చేను మామగారు లేరాఏంటండీ' అంటే 'లేరుపిల్లపెళ్లి ప్రయత్నంమీద రాజమండ్రి వెళ్లేరు. నాలుగైదురోజుల్లో వస్తారు'

"మనోహర, మీబళ్లు ఎప్పుడువెడతారు?"

"రేపటినుంచే నండి."

"యిన్నాళ్లు మీతల్లి తండ్రిదగ్గర కులాసాగా కాలక్షేపంచేసివచ్చేవు"

"మీరలా అంటున్నారుకాని అక్కడ ఏమీ తోచలేదండీ. చదరంగముఆడుకుందుకైనా ఎవరూ లేరు అదేపట్నం అయితే ఏరోయల్ సినీమాకో వెళ్ళేవాణ్ణి అందుచేత మిమ్మలనే తలుచుకుంటూ, మీఊసులేచెప్పుకుంటూ కాలక్షేపంచేసేవాణ్ణి" యింతలో కమల వచ్చి అవును లెండి ! అలాగే అంటారు ఎవరయినా, పరాయివాళ్ళ యిళ్ళకు వెళ్ళితే ఊరుకోండి. మీమాటలు—మీరూను. మమ్మల్నెందుకు తలుస్తారండి. ఎవరికైనా ఉపకారంచెయ్యాలి. అపకారమైనా చెయ్యాలి తలవడానికి. అటువంటిదేదీ లేదే.

"నీకేతెలుసును. ఆవన్నీను మరల నాచే ఎందుకు చెప్పించడం" అని అంటూవుండగా లోపలినుంచి "కమలా" బావకు మడి కట్టుకోమను, వాళ్ళ అమ్మ కేకపెట్టెను అదివిని మనోహరుడు నేను భోంచేసివచ్చే వచ్చేనండి. మీరు భోంచెయ్యండి వస్తాను అని చెప్పి వెళ్లిపోయేను.

మనోహరుడు బి. ఏ. చదువుచున్నాడు. బుద్ధిమంతుడు. దబ్బపండులాటి శరీరచ్ఛాయ. మంచి తెలివితేటలైయినవాడు. కానిఆస్తిపాస్తులులేవు తండ్రిలేడు తల్లిఉంది చదువుకు వాళ్ళబావ డబ్బిస్తున్నాడు. అతనికి యింకాపెళ్ళికాలేదు. మొన్న ఏదోమాటొచ్చి "బావా యింకా పెళ్ళిచేసుకోవా అని అడిగితే " నేను నిన్నే కాని మరిఎవర్ని పెళ్ళాడను. నీవునన్ను పెళ్ళాడని పక్షమందున నీపెళ్లి అయ్యేక నేనుపెళ్లాడతాను. ఎలాగైనా నాపెళ్లికన్న నీపెళ్లేముందవ్వు" అని హాస్యమాడేడే. అమ్మావాళ్ళ గోత్రం మనగోత్రం ఒకటి కాదు కదా. అంటేవాళ్ళ అమ్మ గోత్రము కాకపోయినప్పటికీసంబంధాలున్నప్పటికీ నాకిష్టం లేదే. అమ్మా నాకు మనోహరం బావనే పెళ్ళాడాలని ఉందే.మరెవర్ని చేసినా చేసుకోనం

598

టూ తనఅభిప్రాయము చెప్పేసింది.

కమలమాటలుతల్లికిరుచించలేదు. కమలా ఎన్ని సంబంధాలు వచ్చినా బంధువర్గంపాటొస్తుందా? అనిభోధపరచినిద్రపోయింది. కమలకుమాత్రం నిద్ర పట్టలేదు. మనోహరుని రాకకై ఎదురుచూచుచు నిద్రపోయినది. తల్లికూతురులిద్దరు ఒంటిమీద బట్టఅయినా కానకుండా నిద్రపోవుచుండిరి.

రాత్రి పదిగంటలు కావచ్చెను. అప్పుడే చంద్రోదయమగుచుండెను. వీధులలోయున్న మునిసిపలిటీ లాంతర్లుఒక్కొక్కటి ఆరిపోవుచుండెను. వీధులన్నియు నిశ్శబ్దముగా నుండెను శీతగాల మళ్లుటచే అందరు గదులలో పాన్పులపై నుండ వలసివచ్చెను. అప్పుడు మనవాడి ఊహాలింకే మరిచెప్పగలను నాకు వర్ణింపతరముకాకున్నది. పాఠకులే ఊహింతురుగాక. అట్లానే నేను అప్పుడే కొన్న ఒటో దిల్ బహార్ తోను Vanishing cream తోను టోయిలట్ అయి. లుంగీధరించి కాళ్ళు చప్పుడు కాకుండా కెడ్స్. బుగ్గను కిల్లీ రెండువేళ్ళమధ్యను సిగరెట్టుతో కమలయున్న చోటికి వచ్చితిని. వచ్చిచూచేటప్పటికి ఆమె నుంచి గాఢనిద్రలో తల్లిప్రక్కనపరుండియున్నది. ఆమె కుదగ్గిరగా ఒకదీపము మాత్రము. మిణుకు మిణుకు మనుచు ఆరిపోవునేమో అన్నట్లుగా యుండెను. ఆదీపపు కాంతిలో ఆమెశరీరము సువర్ణచ్ఛాయనుబోలియున్నది. దానికి తోడు "మకరధ్వజుని కొంప నొంచెంపగని చీరకట్టినకదూచిగురుబోడీ" అనునట్లుగా ఆమెబట్ట నసిలిపోయినది. ఆమెకను చమలు నాకోసమే తొంగితొంగి ఎదురుచూచుచునట్లుగా యుండెను. ఆసమయమందు అయస్కాంతమునసూదంటురాయి ఎట్లు అకర్షించు నన్నూ ఆనారీహృదయము అట్లుఆకర్షించుచున్నది. ఆక్షణములో నాలో ఎంతవికారమైనా పుట్టినది నాఒళ్లు నేనే మైమరచితిని అట్లే కొరకు అయి నిలబడి పోతిని. నోట మాటరాదు లేపుటకు చేయి రాదు. ఎట్లనో ధైర్యము తెచ్చుకొని హంసగమనముతో దగ్గరకెళ్ళి చేతిరుమాలుతో లేపితిని. లేవగానే తెలివితెచ్చుకొనినన్ను ఒకమారుగాతనపరిష్వంగ చేసుకుని మెల్లగా కొట్లోప్రవేశించితిమి.

* * * * * *

యిట్లువారి నాన్నగారు వచ్చేవరకు మామైత్రి అధికమయిపోయింది మామనస్సులు రెండును ఒకటిగా మారిపోయినవి. యికమాయిమ్మలను ఎడబాపులుచేయుటకు అపుట్టించిన బ్రహ్మకైనా తరముకానటువంటి సూత్రం ప్రయోగించేను. నేను వివాహం చేసుకున్నప్పటికైనా కమలనే కాని యితరులని వివాహమాడనని గట్టిగా శపథము పట్టితిని. కమలతో కూడా మానాన్నగారు లేనేలేరు యింటికి యజమాని నేనే మాఅమ్మ నేను చెప్పినట్లు వినవలసినదేను అందుచేత నిన్ను తప్ప యితరులను వివాహమాడనని మాలో మేము ప్రమాణములు చేసుకుంటిమి.

సుందరరావు సంబధంము రైటుచేసుకొని యింటికి వచ్చెను అదిమేనరికము. దగ్గరవాళ్లు. పిల్లవాడు పాతికేళ్ళలోపు ఎపుడా యున్నాడు చదువులోనా స్కూల్ ఫైనలు పాసయినాడు మొన్ననే తాలూకాకచ్చేరిలో టైపిస్టుగా ప్రవేశించేను. నెలకు పాతిక రూపాయిలు యిస్తారు చాలంచాయగా ఉంటాం. అని తనఅర్ధాంగితోను కమలతోను. చెప్పెను. దానికి కమల ఒప్పుకోనలేదు.

తండ్రితో యిట్లు చెప్పెను. 'నాన్నగారు మీరు అన్ని విషయములు తెలిసినవారు. పెద్దలు. మీకు నేను చెప్పెడి దానను గాను అయినా' అ 'వల్లకు వచ్చినముంత దాచనేల అనునట్లు' నేను మనోహరుని ప్రేమించితిని చేపట్టితిని అతని సంగతంతయు మీకందరికూ తెలుసు. మీరు నన్ను అతనికి తప్ప ఎవరికిచ్చినా వివాహ మాడను. అటుపైయిన మీ యిష్టం.

"అహా' వేసంపుదిరి ది. "పిట్టకూత పెట్టిందే అనునట్లు" నన్ను ఎదిరించడానికి బయలుదేరావు ఏమయినాసరే పసుపు కుంకుమ యిచ్చి మాటయిచ్చి వచ్చేంకదా. నేనుమాత్రం మరితిరగను ఏమయినాసరే అని కమలకు జవాబుచెప్పి వెళ్లిపోయెను.

కమలకూడా మంచి చురుకైనది. పనిపాట్లలోనైతేనేం, ఊహాలోనైతేనేం. ఐయిదవఫారం దాకా చదివింది. జ్ఞానంవచ్చిన పిల్ల. ఆమె తల్లిదండ్రులు ఆమె ప్రేమించినతనికి యిచ్చి వివాహం చేయరని తలంపుతో ఆమెకు ఏమిచేయుటకు తోచలేదు. శరీరమంతయు చీమలు పాకుతున్నట్లు అవుచున్నది మనస్సులో ఆందోళన హెచ్చవుచున్నది. ఆమె ఎవరిగురించి తలపోయుటలేదు. ఆరాత్రి ఆమె యింట్లోంచి పెరట్లోకి పెరట్లోంచి యింట్లోకి చెవ్వుగోసిన మేకలాగ తిరుగుతూయున్నది. ఆమెలో ఆమె ఇట్లుతలపోయుచుండెను. నాతల్లిదండ్రులు నన్ను పెంచి పెద్దదానిగ చేసినవారు నా శ్రేయస్సు కోరినవారు వారికే నాయందు ఆశలేనప్పుడు మరి నన్ను చూసేవారెవరు? కల్ల! ముమ్మాటికి కల్ల!! అని చెప్పి తండ్రిగారికి ఒకచీటి వ్రాస్తూ ఆచీటిలోనే తన ప్రియుడగు మనోహరునకు ఒకచీటి వ్రాసి వారికెవరికి ప్రమాదము లేకుండా చేసి మనోహరా అనుచూ గంగాదేవిలో కలుసుకొనెను.

తెల్లవారగానే కమలతల్లి కమలా, కమలా యింకా నిద్దరేంటి లేవే తెల్లవారింది. అని లేపుటకై గదిలోకి వచ్చెను. కమల గదిలోలేదు. యిల్లు, దొడ్డి అన్నిమారు మూలలు గాలించి వెతికిరి యింకెక్కడి కమల. కమల కనబడలేదు తండ్రి బావివద్దకువెళ్ళి చూడగా కమల. నేను చెప్పినట్లు మీరు చేసితిరికాదు. నేను మీ మొహము చూడను అన్నట్టుగా మొహము కాళ్లు బావినీటిలోకిన్ని వెనుపట్టి మాత్రము కనబడుచుండెను. పాపము తల్లిదండ్రులకు లేక లేక ఒక్కకూతురు. అదికూడా వాళ్ళను విడిపోయి నందులకు వారి దుఃఖమేమని చెప్పను. యీఏప్పులు పెడబొబ్బలు చూచి మోహన్ కూడా వచ్చి నూతిలో ఉరికి ప్రాణత్యాగము చేసుకోబోయెను. అక్కడయున్న తగుమనుష్యులు వానికి ఓదార్చి పర్యవసానము చూడండి అంటూ కమలగదిలో ప్రవేశించేసరికి అచ్చట రెండు వుత్తరములు దొరికినవి. అందు యిట్లున్నది. తండ్రిగారి వుత్తరములో—

మా తండ్రిగారికి—

మీకును నాకును నేటితో ఋణము తీరినది. స్వతాహా నాఅంతట నేనే ఆత్మహత్య గావించుకొంటిని. నా మరణమునకు కారకులు మరెవ్వరూలేరు నేనే. యివియే నాకడసారి వందనములు

ఇట్లు
మీకుమార్తె కమల.

600

అందులోనే యింకొకచీటి ప్రియునకు—

ప్రియా,

మీకును నాకును అన్యోన్యమైన ప్రేమ జనించినది. ఆప్రేమ ఎట్టిదో నే వ్రాయజాలను. యిన్నిదినములు మన ప్రణయము తల్లిదండ్రులకు తెలియకయే మన్మథబాణములకు లొంగి కాలముగడిపితిమి. యిప్పుడు ఎంతో కష్టంమీద యీపని చేయగలిగితిని. నేను బ్రతికియుండినను మీకు సుఖములేదు. ఎందుచేతనంటే నేను పరాయిదానని కాని మీదానను కాను. మాతల్లిదండ్రులు నాకోరికపైని చేయుటకిష్ట పడలేదు. యిష్టంలేనిమగవు ఎన్నాళ్ళని చెప్పి మున్ముందు పతివ్రతాభంగము కాకుండా యిట్లు చేసితిని. మరుజన్మకైనా మిమ్ములను పెండ్లియాడి నాకోర్కె నెరవేర్చుకొందును. అంతేకాని మరిఒకటి కాదు. యిట్లుమీ కమల— మీహృదయేశ్వరి మీఅర్ధాంగి — అనేక నమస్కారములు చేసి మిమ్ము ఎడబాసి పోయినందులకు మీరెంత మాత్రము చింతపడవద్దు యిదియే నాకడసారి నమస్కారములు. ఇట్లు

మీ ప్రేయసి కమల.

యీ ఉత్తరములు చూచినకొద్దీ వారి దుఃఖము కెరటములవలె పొరలి పొరలి వచ్చుచుండెను. ఆయన చేతులారా కూతుర్ని యిట్లు చేసినందుకు ఆయనకు మరి చేతులు రాలేదు. దహన సంస్కారములు అవి ఎట్లనో జరిగినవి. వారికి "చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకుంటే ఏమిలాభం" అని సుందరరావుకు యిరుగు పొరుగువారు నచ్చచెప్పి మెల్లాఎలాగో మనిషిలేటట్టుగా చేసిరి. కాని మోహనరావుకు ఎవరుచెప్పినా లాభం లేకపోయెను. కమలయందుండే మమకారముచే కమలా—కమలా—అని పిచ్చెత్తి చాలాకాలమువరకు సుందరావుకు కనబడుచునే యుండెను. తరువాత మనోహరుడు కూడా ఏమాయనో—ఎవరికీ తెలియదు. మీకెక్కడైనా కనపడితే వాడితల్లికి తెలియపర్చండేం. ఆమె వాడికోసం బెంగపెట్టుకుని శుష్కించి మంచం పట్టింది.

---

## "సామెతలు"

పండిత మల్లెల వెంకటేశ్వర్లు

'తాతకుదగ్గు నేర్పటం' 'హనుమంతుని ముందరా కుప్పిగంతులు' అసలుతాతగారు దగ్గటములో గొప్ప పండితుడు. యెన్నిరకాల దగ్గులైనా దగ్గగలడు. నుంచోని, కూర్చోని నడుస్తూ పడుకొని నిద్రపోతూ యింకాపలువిధములు. అటువంటి వాడికి దగ్గనేర్పటానికి ప్రయత్నించటం తెలివితక్కువ కాదుటండీ మరి!

అదే విధంగా హనుమంతుకు అసలు సముద్రాలు దాటే రకము. అవసరమువస్తే [illegible]పి. గోనుగా మోస్తాడు. పర్వతముగా మోస్తాడు.

601